క్లుప్తంగా

'సుడా' చైర్మన్‌కు సన్మానం



నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

కొత్తపల్లి: కరీంనగర్ సీతారాంపూర్‌లోని రెడ్డి కల్యాణ మంటపంలో ఉమ్మడి జిల్లా ఆర్‌బీవీఆర్‌ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. తొలుత నరేందర్‌రెడ్డితో పాటు ముఖ్య నాయకులు రాజాబహద్దూర్ వెంకట్‌రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు నివాళి అర్పించారు. అనంతరం కోలాటాలు, డప్పులు, ఒగ్గుడోలు కళాకారులతో ర్యాలీగా తీసుకొచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్ బీవీఆర్ఆర్ అధ్యక్షుడు, కార్యవర్గం, ఐక్యవేదిక నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిటీ ఏర్పాటు



హాజరైన మున్నూరు కాపు సంఘ సభ్యులు

కరీంనగర్ టౌన్: నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో మున్నూరు కాపు సంఘాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు. ఆదివారం కాలనీలో సమావేశమైన కాపు కులస్తులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నలవాల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా తోట రాజేందర్, ఉపాధ్యక్షులుగా మాణిక్యరావు, లక్ష్మీనారాయణ, కోశాధికారిగా గుండ సంతోష్, జాయింట్ సెక్రటరీగా కొలగాని నర్సింగ్, కార్యవర్గ సభ్యులుగా చల్ల జనార్దన్, గుర్రాల శ్రీనివాస్, నర్మాల పరంధాములు, కోల శ్రీనివాస్, జేవీ రమణలను నియమించారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా ఆకుల ప్రకాశ్, సలహాదారులుగా ఆకుల సుదర్శన్, దిండిగాల మధు వ్యవహరించనున్నారు.

టవల్స్ పంపిణీ



కరీంనగర్: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని హౌసింగ్ బోర్డుకాలనీలో గల వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో ఆదివారం హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దోతులు, టవల్స్ పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్, సభ్యులు వేణుగోపాల్‌శర్మ, వీరమాధవ్ పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

కరీంనగర్: బీసీ హక్కుల కోసం ఆమరణ దీక్ష చేసి ఆరోగ్యం క్షీణించి కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీసీ, ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్‌ను ఆదివారం పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మోతుకు సత్యం పరామర్శించారు. విరోచిత పోరాటంతో బీసీ ఉద్యమాన్ని తట్టి లేపిన సంజయ్‌కుమార్‌ను ప్రశంసించారు. త్వరగా కోలుకొని భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఆయన వెంట పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి రవీందర్, వాసు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

కరీంనగర్: జిల్లాలో 186 మంది సెలెక్టెడ్ అభ్యర్థుల లిస్టు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ప్రదర్శించిన సందర్భంగా అందులో గతంలో ఎంపిక కాబడిన 13 మంది పేర్లు లేకపోవడంతో వారికి న్యాయం చేయాలని కోరుతూ ఆదివారం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఈవో జనార్దన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. పీఆర్‌టీయూ నాయకులు మండల ఆనందం పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు

మహాశక్తి ఆలయం ముస్తాబు

అక్టోబర్ 3 నుంచి 12వరకు వేడుకలు

కరీంనగర్‌కల్చరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు నగరంలోని చైతన్యపురిలో గల మహాశక్తి ఆలయం ముస్తాబైంది. అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కనువిందు చేసేలా ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర వీధులన్నీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయానికి వచ్చే దారుల్లో వివిధ దేవతల రూపంలో ఏర్పాటు చేసిన కటౌట్లు విద్యుద్దీపాల వెలుగులతో విరజిమ్ముతున్నాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీస్వాముల ఆశీస్సులతో దేవీ నవరాత్రోత్సవాలు జరుగనున్నాయి. ఏటా భవానీ దీక్షలు తీసుకునే వారు ఇక్కడనే విరమణ చేస్తారు. 108, 41, 21, 11 రోజులు నవరాత్రి దీక్ష స్వీకరిస్తూ అమ్మవారిని సేవలో తరిస్తారు.



ముస్తాబైన మహాశక్తి ఆలయం

రోజు వారీ కార్యక్రమాల వివరాలు

- అక్టోబర్ 3న గురువారం బాలాత్రిపుర సుందరిదేవి (శైలపుత్రి) అవతారం, ఉదయం బాలాత్రిపుర సుందరీదేవి పూజ, సాయంత్రం మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం, పుష్పాభిషేకం.
- 4న శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం., గాయత్రీ దేవి పూజ, డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ, సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు.
- 5న శనివారం అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం, అన్నపూర్ణాదేవి పూజ, శాకాంబరీ అలంకరణ, సాయంత్రం 108 రకాల నైవేద్యాల సమర్పణ, కొడకండ్ల రాధాకృష్ణశర్మతో భగవన్నామ సంకీర్తనం.
- 6న ఆదివారం లలితాదేవి (కూష్మాండ) అవతారం, ఉదయం లలితాదేవి పూజ, గాజులతో అలంకరణ, సాయంత్రం లలిత సహస్రనామం, సౌందర్య లహరి, కనకధార స్తోత్ర పారాయణం.
- 7న సోమవారం మహాచండీ దేవి (స్కంద మాత) అవతారం, ఉదయం శ్రీమహాచండీ దేవి పూజ, పండ్లతో అలంకరణ. సాయంత్రం లింగార్చన.
- 8న మంగళవారం శ్రీమహాలక్ష్మి దేవి (కాత్యాయని) అవతారం, ఉదయం మహాలక్ష్మి దేవి పూజ, నాణాలు, తామర పూలతో అలంకరణ, సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం.
- 9న బుధవార మూలనక్షత్రం శ్రీసరస్వతీ దేవి (కాళరాత్రి) అవతారం, సరస్వతీదేవి పూజ, పూలతో అలంకరణ, సాయంత్రం విద్యార్థులతో సరస్వతీపూజ, పల్లకి సేవ, రతన్‌కుమార్ శిష్య బృందంతో శాస్త్రీయ ఆలయనృత్యాలు.
- 10న గురువారం దుర్గాష్టమి దుర్గాదేవి (మహాగౌరీ) అవతారం. మహాదుర్గ పూజ, పసుపు కొమ్ములతో అలంకరణ. సాయంత్రం అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు.
- 11న శుక్రవారం మహార్నవమి మహిషాసురమర్దిని దేవి (సిద్ధి రాత్రి) అవతారం, మహిషాసురమర్దిని దేవి పూజ, పసుపు కుంకుమతో అలంకరణ, రుద్రసహిత చండీహోమం. సాయంత్రం మహిషాసుర సంహారం.
- 12న శనివారం రాజరాజేశ్వరిదేవి పూజ (విజయదశమి), శమీ పూజ, ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు జరగనున్నాయి.
- ప్రతిరోజూ రాత్రి 9 గంటల నుంచి అమ్మవారి సన్నిధిలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు.



విద్యుత్ కాంతుల వెలుగుల్లో ముఖద్వారం

సాహిత్యం, కళలు సమాజాన్ని చైతన్యపరుస్తాయి

కరీంనగర్‌కల్చరల్: సాహిత్యం సమాజాన్ని చైతన్యం పరిచి సంస్కరిస్తుందని, కళలు మానవాళిని సర్వోన్నత మార్గంలో నడిపిస్తాయని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. ఆదివారం ఫిలింభవన్‌లో జాతీయ సాహిత్య పరిషత్, కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి రజినిశ్రీ నవలా పురస్కారం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సాహితీవేత్తలు, కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో సాహిత్య కళ, విద్య, క్రీడా రంగాల్లో సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేసిన తమ తండ్రిగారైన గాజుల రజినిశ్రీ పేరు మీద ఏటా సాహిత్య పురస్కారం అందజేస్తున్నట్లు వివరించారు. 2024 సంవత్సరానికి నవల విభాగంలో కవియిత్రి చుండూరు సీత రచించిన ' సారంగి' నవలకు రజినిశ్రీ పురస్కారం ప్రదానం చేసి సత్కరించారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్, గాజుల సత్యవతి, డా.గండ్ర లక్ష్మణరావు, డా.మచ్చ హరిదాసు, దాస్యం సేనాధిపతి, డా.పొన్నం రవిచంద్ర, అన్నవరం దేవేందర్, స్తంభంకాడి గంగాధర్, ముక్తినేని శ్రీనివాస్, గంగుల శ్రీకర్, పద్మశ్రీ, అనిత తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న కవయిత్రి సీత

పవర్‌కట్ ప్రాంతాలు



కొత్తపల్లి: కరీంనగర్‌లో విద్యుత్ లైన్ నిర్వహణ పనులు చేపడుతున్నందున సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గౌతమినగర్, వినాయకనగర్, కట్టరాంపూర్, తిరుమల్‌నగర్, అంబేడ్కర్ స్టేడియం నుంచి డ్యాం రోడ్ వెళ్లే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్–2 ఏడీఈ ఎం.సుధీర్ కుమార్ తెలిపారు.

కరీంనగర్ రూరల్‌లో..

విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు చేపడుతున్నందున సోమవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 33/11 కేవీ నగునూర్, ఆర్నకొండ, రుక్మాపూర్, కాట్నపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఏడీఈ కొలుపుల రాజు తెలిపారు.

జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యం

విద్యానగర్(కరీంనగర్) రాష్ట్రంలోని పాడి రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే లక్ష్యం ప్రియ మిల్క్ ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బొంత దామోదర్‌రావు అన్నారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఏర్పాటు చేసిన పాల డెయిరీ సంస్థకు అండగా ఉన్న పాడిరైతులకు, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థ ద్వారా ప్రతీరోజు 300 గ్రామాల్లోని 10వేల పాడి రైతుల నుండి పాలు సేకరిస్తూ వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి తోడ్పడుతున్నామన్నారు. సంస్థ ద్వారా 250 మంది ప్రత్యక్షంగా 1900 మంది పరోక్షంగా లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు రాంమోహన్‌రావు, సునీల్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొంత దామోదర్‌రావు

సమాచారం

నేడు ప్రొఫెసర్ కోదండరాంకు సన్మానం

విద్యానగర్(కరీంనగర్): ఎమ్మెల్సీగా నియామకమైన ప్రొఫెసర్ కోదండరాంకు సోమవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో పౌర సన్మానం చేయనున్నట్లు తెలంగాణ జన సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి ముక్కెర రాజు, జన సమితి నాయకులు అరికిల్ల స్రవంతి, మోరె గణేశ్, కర్రె సతీశ్ తెలిపారు.

పారమితలో 'దసరా కార్నివాల్'

కరీంనగర్: జ్యోతినగర్‌లోని ఎక్స్‌ప్లోరికా పాఠశాల, మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఆదివారం 'దసరా కార్నివాల్' పేరిట సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటాపోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలు పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయంగా భావించి రావణ విగ్రహాన్ని కాల్చారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు, వారి తల్లులు, ఉపాధ్యాయినులు, కోలటాలు, నృత్యాలు, పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ ప్రసాదరావు ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, ప్రాచీ, వినోద రావు, వీయూఎం.ప్రసాద్, రమణ, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ఠ బసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల నృత్యం

కార్యవర్గం

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ

విద్యానగర్(కరీంనగర్): ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీని ఆదివారం కరీంనగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా శనిగరపు సురేశ్, కో కన్వీనర్‌గా కోలపురి వెంకటేష్, అధికార ప్రతినిధిగా తడగొండ ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శిగా దొమ్మాటి తిరుపతి, విద్యార్థి విభాగం కన్వీనర్‌గా శనిగరపు కిరణ్‌తేజ, ప్రచార కార్యదర్శిగా మానుబాపు హరీష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు తడగొండ సత్యరాజ్‌వర్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోదుంపల్లి ప్రేమలత పాల్గొన్నారు.

తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం

కరంనగర్‌కల్చరల్: తైక్వాండో మాస్టర్ బుర్ర ప్రవీణ్‌కుమార్ మానస ఆధ్వర్యంలో ఆదివా రం కరీంనగర్‌లోని సెయింట్ అల్ఫోన్స్ హైస్కూల్‌లో తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, చీఫ్ ఎక్సామినర్ వసంత్‌కుమార్, సెయింట్ అల్ఫోన్స్ టి.సంతోష్‌కుమార్‌లు తైక్వాండో బెల్ట్స్ సాధించిన క్రీడాకారులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్‌లు శరత్, సందీప్, వంశీ, అనూష, నికిల్ పాల్గొన్నారు.







నగరంలోని విద్యానగర్‌లో గల కరీంనగర్–మల్కాపూర్ మెయిన్ రోడ్డులో ఇటీవల తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టారు. అయితే మరమ్మతులు చేసి, గుంతలు పూడ్చకుండానే వదిలివేయడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకొని గుంతలు పూడ్చాలి.

– తలకొక్కుల సదానందం, విద్యానగర్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
చైతన్య, ఏఈ, 7995013529

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94400 77555

ఎమ్మెల్సీగా బరిలో నిలుస్తున్నా

కరీంనగర్ టౌన్: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని బీజేపీ సీనియర్ నాయకుడు సుగుణాకరావు వెల్లడించారు. పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం కూడా అండగా నిలుస్తుందన్నారు.ఆదివారం కరీంనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులను నేటికీ మరిచిపోలేక పోతున్నామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీపై నిరుద్యోగులు, యువత, అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతుందని, ఈసారి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తారనే ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కూడా అత్యధికంగా గ్రాడ్యుయేట్ ఓటర్లను నమోదు చేయించామన్నారు. ఈనెల 30 నుంచి ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని, ప్రతిఒక్కరూ తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. నిరుద్యోగుల, యువత, అన్ని వర్గాల గొంతుకగా వినిపిస్తానని పేర్కొన్నారు. విలేకరుల సమాపేశంలో నాయకులు దుర్గం మారుతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుగుణాకర్ రావు

నిరుద్యోగులకు అండగా నిలుస్తా

కరీంనగర్: కరీంనగర్ నియోజక వర్గం పట్టుభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, నిరుద్యోగులకు అండగా నిలుస్తానని లక్ష్య్ విద్యాసంస్థల చైర్మన్ ముస్తాక్ అలీఖాన్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో పట్టుభద్రులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను శాసనమండలికి పోటీ చేస్తున్నానని అన్నారు. అవకాశం ఇస్తే ఉద్యోగుల సమస్యలతో పాటు నిరుద్యోగులకు విద్య,, ఉపాధి అవకాశాలు పెంపొందిస్తానని తెలిపారు. విద్యాసంస్థలు స్థాపించి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తూ వేలాది మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులతో పాటు వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, యాజమాన్యాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముస్తాక్ అలీఖాన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

కరీంనగర్: విద్యారంగంలో నూతన సంస్కరణలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బీజేపీ అనుబంధ తపస్ మాజీ బాధ్యుడు పోలు సత్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 28 ఏళ్ల సేవలందించి విద్యార్థుల, ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘ నేతగా కృషి చేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన తాను వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ స్థానం నుంచి టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో సంస్కరణలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల, విద్యాశాఖలోని ఖాళీల భర్తీ, ప్రైవేట్ విద్యాసంస్థలకు రాయితీలు కల్పించడం, ప్రైవేట్ టీచర్లకు ఆరోగ్య బీమా తదితర సంక్షేమ పథకాల అమలు వంటి చర్యలు తీసుకోవల్సిన అవసరముందని అన్నారు. నూతన విద్యావిధానానికి అవసరమైన సలహాలు, సూచనలను చట్టసభల ద్వారా ప్రభుత్వాలకు తీసుకెళ్లాలనే ఆలోచనతో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. విలేకరులల సమావేశంలో పద్మశాలి పోపా నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలు సత్యనారాయణ

ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

కరీంనగర్: ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షిస్తూ వారి ప్రయోజనాలను కల్పించడంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతతో పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, టీఆర్‌టీఎఫ్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు శంకిశెల ప్రభాకర్‌రావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, అన్ని రంగాల నిపుణులను తయారు చేసేది ఒక ఉపాధ్యాయుడు మాత్రమేనని, వారి ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు దేశ సర్వతోముఖాభివృద్ధికి పునాది లాంటివార అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్ మాట్లాడుతూ, సంఘంలో నిబద్ధత గల కార్యకర్త సుంకిశెల ప్రభాకర్‌రావు అని కొనియాడారు. ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కావలి అశోక్‌కుమార్, లక్కిరెడ్డి సంజీవరెడ్డి, కటకం రవికుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

అ'పూర్వ' సమ్మేళనం

కొత్తపల్లి: కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992–93 పదో తరగతి విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా జరిగింది. మూడు దశాబ్దాల అనంతం సుమారు 90 మంది విద్యార్థులు ఒకే చోట కలుసుకొని గత స్మృతులను నెమరేసుకోవడంతో పాటు ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకున్నారు. అందరం కలిసికట్టుగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుందామని నిర్ణయించారు.

ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో

కరీంనగర్: నగరంలోని ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో 1993–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాల వేదికగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆనాటి రోజులు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని కొనియాడారు. అప్పటి ప్రిన్సిపాల్ సదాశివశర్మ, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఉపాధ్యాయులు రాంరెడ్డి, మల్లారెడ్డి, హరిప్రసాద్, వేణుగోపాల రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, ఎన్నం ప్రకాశ్, రాచమల్ల రాజిరెడ్డి, గుండా శ్రీనివాస్, రేగురి లక్ష్మణ్, సతీశ్, కిరణ్, కృష్ణ, చంద్రశేఖర్, జూపల్లి వెంకటేశ్వరావు, విజయ, గీత, ఉమా, గుర్రం శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



